WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-1-2025



## కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

మణుగూరు, మహా: పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండలంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ముందుగా వెంకటాపురం సమీక్ష సమావేశంలో పాల్గొని అనంతరం మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

07





## కార్పొరేట్ వైద్యాన్ని తలదన్నేలా ఉండాలి

### ప్రభుత్వాసుపత్రుల్లో అద్భుత వైద్య సేవలందించాలి

- మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ సంకల్పం
- అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు
- అత్యాధునిక వైద్య పరికరాల కల్పన
- ఖమ్మం ఆసుపత్రిని 575 పడకలుగా పెంచాలి
- జిల్లాకు నూతన 108,104 వాహనాలు, అంబులెన్స్ లు
- సంక్రాంతి తర్వాత మెడికల్ కళాశాలకు శంకుస్థాపన
- ప్రణాళికాబద్ధంగా మెడికల్ కళాశాల నిర్మాణం
- ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తాం
- సమీక్ష సమావేశంలో మంత్రి "తుమ్మల"
- ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీతో మంత్రి తుమ్మల సమీక్ష

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు మెరుగైన అద్భుత వైద్య సేవలం దించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీ తో కలిసి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, వసతులు, మెడికల్ కళాశాల స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఖరీదైన అన్ని వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించాలన్నారు. అన్ని వసతులు, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంచాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

ఖమ్మం, మహా

02



## కృత్రిమ కొరత..!

- భారంగా మారనున్న యాసంగి సాగు
- ఎరువుల కొరతపై వ్యాపారుల దోపిడీ
- వ్యాపారులు ఇతర ఎరువులపై లింకు
- రైతుల పట్ల వ్యవస్థల విఫలం

రైతే దేశానికి వెన్నుముక ...పంట పండించి ప్రజల కడుపు నింపే రైతు కష్టంలో ఉన్నప్పుడు వ్యవస్థలన్నీ చలించాలి. కానీ ఖమ్మం జిల్లాలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. పెరిగిన ధరలు, వ్యాపారుల ధోరణి, అధికారుల నిర్లక్ష్యం రైతుల పట్ల అన్యాయం చేస్తున్నాయి.

03

ఖమ్మం, మహా



## అక్రమ కేసులకు బిఆర్ఎస్ నాయకులు భయపడరు

- తలసేమియా బాధితులకు రక్తదానం శిబిరం
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

05

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు ఏనాడు భయపడరని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు.

FOLLOW: @ANNTELUGU
9-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## ఖాళీ పోస్టుల భర్తీకి మంత్రి ఆదేశం

జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని మంత్రి తుమ్మల ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లక్ష్యంగా ఆసుపత్రులు పనిచేయాలని సూచించారు. ఎక్కడ కూడా వసతులు లేవు పరికరాలు లేవనే మాట వినిపించకూడదని మంత్రి పేర్కొన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అన్ని వసతులతో పాటు వైద్యుల పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ విభాగాలలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అన్ని విభాగాలలో టెక్నీషియన్స్ ప్రతినిత్యం అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆస్పత్రిలో ఏ పరికరం కావాలన్నా దానిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో అద్భుత వైద్య సేవలందించాలి

## మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలి

- సేవల్లో కార్పొరేట్ వైద్యాన్ని తలదన్నేలా ఉండాలి
- మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ సంకల్పం
- అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు
- అత్యాధునిక వైద్య పరికరాల కల్పన
- ఖమ్మం ఆసుపత్రిని 575 పడకలుగా పెంచాలి
- జిల్లాకు నూతన 108,104 వాహనాలు, అంబులెన్స్ లు
- సంక్రాంతి తర్వాత మెడికల్ కళాశాలకు శంకుస్థాపన
- ప్రణాళికాబద్ధంగా మెడికల్ కళాశాల నిర్మాణం
- ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తాం
- సమీక్ష సమావేశంలో మంత్రి "తుమ్మల"
- ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహా మరియు డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీతో మంత్రి తుమ్మల సమీక్ష

**ఖమ్మం, జనవరి 08, మహా:** ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు మెరుగైన అద్భుత వైద్య సేవలందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీ తో కలిసి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, వసతులు, మెడికల్ కళాశాల స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఖరీదైన అన్ని వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించాలన్నారు. అన్ని వసతులు, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంచాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లో 500 పడకల సేవలు అందుబాటులో ఉండేవని కరోనా సమయంలో దానిని 420 పడకలకు తగ్గించారని, మళ్లీ 575 పడకలకు పెంచాలని ప్రతిపా దనలు చేశామని వాటిని తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసు కోవాలని మంత్రి తుమ్మల సూచించారు. జిల్లాలోని కల్లూరు, సత్తుపల్లి, ఖమ్మం ఇతర ఆసుపత్రుల్లో అన్ని వసతులు ఆధునిక హం గులతో ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. రోగులకు మందులు సైతం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## నూతన అంబులెన్స్‌లు

ఆపదలో ఉన్న ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు అంబులెన్స్ 104, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కాలం చెల్లిన వాహనాల స్థానంలో కొత్త వాటిని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు కాపాడడంలో అంబులెన్సులు 104, 108 పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన నూతన వాహనాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రాథమిక ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తృతం చేయాలన్నారు. ప్రజలకు వైద్యం అందలేదని మాట వినిపించ వద్దన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటంలో వైద్యుల పాత్ర ఎంత ముఖ్యమో అంబులెన్సుల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు.

## సంక్రాంతి తర్వాత మెడికల్ కళాశాల శంకుస్థాపన

సంక్రాంతి తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాలకు శంకుస్థాపనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలన్నారు. అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు ఉండాలన్నారు. శరవేగంగా నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి...

వైద్యో నారాయణో హరి ....వైద్యుడు దేవుడితో సమానం...వైద్యులు రోగుల పట్ల ఎంతో శ్రద్ధతో సేవలందిస్తారని... ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని.... బాధ్యతగా ప్రభుత్వ వైద్యులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రజల కు మెరుగైన సేవలు అందించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి తుమ్మల హెచ్చరించారు.వైద్యులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తుందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసే ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన




**పాలేరు, జనవరి 8, మహా:** భద్రాద్రి కొత్తగూడెంలోని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సర విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో చేపల పెంపకం, ఉత్పత్తి యూనిట్లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంలో నెల్లూరి శేషగిరి అనే రైతు సాగు చేస్తున్న వివిధ రకాల మిర్చి హైబ్రిడ్లను,టమాట హైబ్రిడ్లను మరియు బొప్పాయి పంట సాగు విధానాలను రైతులతో తెలుసుకున్నారు.దీనిలో భాగంగా మిర్చిని ఆశించే తెగుళ్లు, పురుగులు అయిన జెమిని వైరస్, కాయకుళ్ళు మరియు నల్ల తామర పురుగులను గమనించి వాటికి యాజమాన్య పద్ధతులు గురించి చర్చించి తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా టమాటో లోని వివిధ తెగుళ్లు మరియు పురుగులను, మార్కెట్ కు అనుగుణంగా పంటలను సాగు చేయటం గురించి మెళకువలను తెలుసుకోవడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శనలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్,కళాశాల బోధన సిబ్బంధి డా.నాగాంజలి, డాక్టర్ .మధుసూధన్ రెడ్డి, డాక్టర్ రామ్ ప్రసాద్, డాక్టర్.రెడ్డి ప్రియ, డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్.శిరీష,పాల్గొన్నారు. కూసుమంచి వ్యవసాయ అధికారి వాణి, వ్యవసాయ విస్తారణ అధికారి రవీందర్, ఆదర్శ రైతు శేషగిరి, రాణా ప్రతాప్, రామారావు వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## “కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రెసిడెంట్‌గా కవిత



**ఖమ్మం సిటి, జనవరి 08, మహా:** తెలంగాణ రాష్ట్ర కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షురాలిగా ఖమ్మం నగరానికి చెందిన న్యాయవాది కొప్పుల కవిత శ్రీ రెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకాన్ని కౌన్సిల్ నేషనల్ చైర్మన్ స్వామి అధికారికంగా ప్రకటించారు.గతంలో కవిత శ్రీ రెడ్డి వినియోగదారుల హక్కుల కోసం చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని అందించినట్లు స్వామి తెలిపారు. తనపై నమ్మకంతో కీలక భాధ్యతలను అప్పగించినందుకు కవిత శ్రీ రెడ్డి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిల్ అభివృద్ధికి తాను పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చైతన్యవంతులను చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. వచ్చే నెల నుండి జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి, వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

## వ్యవసాయ సర్వీసుల మంజూరులో వేగవంతం

**2024లో 4437 వ్యవసాయ సర్వీసులను మంజూరు**

**సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్**

**ఖమ్మం, జనవరి 08, మహా:** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ రైతుల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్ తెలిపారు. 2024 సంవత్సరంలో 4437 వ్యవసాయ సర్వీసులను మంజూరు చేశామని, డిసెంబర్ నెలలోనే 378 సర్వీసులు మంజూరయ్యాయని వివరించారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే ఇది 22 శాతం పెరుగుదలని పేర్కొన్నారు. సర్వీసుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేందుకు పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా దరఖాస్తు పురోగతి, పెండింగ్ వివరాలు రైతులు సులభంగా తెలుసుకోవచ్చన్నారు. మంజూరులో ఆలస్యం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సామగ్రి అందుబాటు కోసం ఆన్‌లైన్ రిజర్వేషన్ విధానం ప్రవేశపెట్టడం ద్వారా పనులు తక్షణమే ప్రారంభం కావడం జరిగిందన్నారు. మిగిలిన సామగ్రిని వాడుకోవడానికి పత్రాల అవసరం లేకుండా ఆన్‌లైన్ మార్పిడి సదుపాయం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులకు మరింత చేరువగా వారి సమస్యలు పరిష్కరించేందుకు పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వ్యవసాయ సర్వీసుల మంజూరులో వేగం పెంచడమే కాకుండా, సమర్థతను మెరుగుపరచడం ద్వారా రైతుల శ్రేయస్సుకు కృషి చేస్తున్నామని అన్నారు.



# కృత్రిమ కొరత!

- భారంగా మారనున్న యాసంగి సాగు
- ఎరువుల కొరతపై వ్యాపారుల దోపిడీ.
- వ్యాపారులు ఇతర ఎరువుల పై లింకు
- రైతుల పట్ల వ్యవస్థల విఫలం

### అధికారుల స్పందన లేకపోవడం రైతులకు శాపం

**రైతుల వద్ద సరఫరా చేయాల్సిన ఎరువులను అధికారులు సొసైటీలకు మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యాపా రుల దోపిడీని ఆపేందుకు చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫల మవడం రైతుల ఆవేదనకు కారణమైంది.**

### రైతుల పట్ల వ్యవస్థల విఫలం

**వస్తు కొరత, ధరల పెరుగుదల వ్యవసాయరంగానికి హాని చేస్తోంది. రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది తక్షణ చర్యలు తీసుకోని పక్షంలో పంటల దిగుబడిపై గణనీయమైన ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. ఖమ్మం జిల్లాలో యూరియా కొరత వ్యవసాయ రంగంపై పెనుదృష్టి సారిస్తోంది. ప్రభుత్వ జోక్యం ద్వారా సరఫరా సమస్యను పరిష్కరించి, రైతుల భరోసాను పునరుద్ధరించాలి. వేరే విధంగా, రైతు జీవితాలు మరింత కష్టాల్లో మునిగిపోతాయి.**

**ఖమ్మం, జనవరి 08, మహా:** రైతే దేశానికి వెన్నుముక ...పంట పండించి ప్రజల కడుపు నింపే రైతు కష్టంలో ఉన్నప్పుడు వ్యవస్థలన్నీ చలించాలి. కానీ ఖమ్మం జిల్లాలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పెరిగిన ధరలు, వ్యాపారుల ధోరణి, అధికారుల నిర్లక్ష్యం రైతుల పట్ల అన్యాయం చేస్తున్నాయి. నిత్యం మట్టిలో మునిగిపోయి ధాన్యం పండించే రైతుకు తగిన సహాయం అందించకపోతే వ్యవసాయం స్వస్థితికి వస్తుందా? ఈ యూరియా కొరత కేవలం ఎరువుల సమస్య మాత్రమే కాదు, వ్యవసాయరంగానికి తగులబెట్టిన మంటగా మారుతోంది.

### రైతుల జీవితాల్లోని కృత్రిమ కొరత

ఖమ్మం జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరిసాగు, 81 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఈ పంటలకు యూరియా కీలకమైన ఎరువు. కానీ ఈ సీజన్‌లో కేవలం 33,246 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించగలిగారు. అధికారులు అంచనా వేసిన అవసరం 58,101 మెట్రిక్ టన్నులు. కొరతను ఎదుర్కొంటున్న రైతులు అధిక ధరలు చెల్లించి యూరియాను కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు యూరియా సరఫరా చేయడానికి నానో డీఏపీ వంటి అనవసర ఎరువులను కొనుగోలు చేయాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.270 ధరకు బదులుగా రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నారు. ఇది రైతులపై అదనపు ఆర్థిక భారం పెడుతోంది.

### ఎరువుల కొరత కూడా తీవ్రమే

జిల్లాలో డీఏపీ, ఎంవోపీ, ఎనపీకేఎస్ వంటి అనేక రకాల ఎరువుల సరఫరాలోనూ తీవ్ర లోటు ఉంది. డీఏపీకి అవసరమైన 30,768 మెట్రిక్ టన్నులకు గాను కేవలం 11,143 మెట్రిక్ టన్నులు మాత్రమే అందాయి. ఇంకా 19,625 మెట్రిక్ టన్నులు రావాల్సి ఉంది.

## ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, జనవరి 8:మహా:** తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా “ఇందిర మ్మ మహిళా శక్తి పథకం” క్రింద అందించు ఉచిత కుట్టు మిషన్ల కొరకు క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఆన్లైన్ వెబ్ సైట్ tgobmms. cgg.gov.in%లో ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనా రిటీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్య నారాయణ బుధవారం తెలిపారు. కనీసం 5వ తరగతి వి ద్యార్హత కలిగి, 21 నుండి 55 సంవ త్సరాల వయస్సు గల నిరుపేద, నిరాశ్రయులు, వితం తువు, విడాకులు అయిన మహిళలు, అనాథ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబ డుతుం దని, ఆన్ లైన్ చేసిన తర్వాత దరఖాస్తుతో పాటు బిసి-సి కుల ధృవీకరణ పత్రం/ బాప్టిసమ్ సర్టిఫికేట్, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్, తెల్ల రేషన్ కార్డు నివాస ధ్రువీకరణకు ఆధార్ కార్డు, వయస్సు దృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్/ఆధార్ కార్డ్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా పొంది ఉండాలి.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరణ
- ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు.
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం, జనవరి 8,మహా:** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డీఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి

ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు.

## ఆటో మోటార్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి

**ఖమ్మం సిటీ, జనవరి 08, మహా:** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం ఆర్టీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఆటో మోటార్ కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరాన్ని ఆర్టీవో వెంకటనారాయణ కి వివరించారు. వాహన చట్టం 2019 సవరణను రద్దు చేయాలని, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఆటో స్టాండ్ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని, బస్ లారీ డ్రైవర్లకు చట్టబద్ధ హక్కులు, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ మియా, జిల్లా అధ్యక్షులు కంకణాల శీను, సహాయ కార్యదర్శి ఎడ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 10న కూసుమంచిలో సంక్రాంతి సంబరాలు



**పాలేరు, జనవరి 8,మహా:** కూసుమంచి మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలు జరగనున్నాయి. పాలేరు క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మెగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ పోటీలో పాల్గొనే వారికి ప్రత్యేక బహుమతులను మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. మొత్తం పది బహుమతులతో పాటు పాల్గొనే వారందరికి ప్రత్యేక బహుమతులను అందజేయనున్నారు. కావున కూసుమంచి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని కోరారు.

## మహాసభను జయప్రదం చేయండి



**ఖమ్మం సిటీ, జనవరి 08, మహా:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభ మహబూబాబాద్ లో జనవరి 19 జరుగనుంది . ఈ మహాసభను జయప్రదం చేయాలని టి యు సి ఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కె శ్రీనివాస్ మున్సిపల్ కార్మిక వర్గాన్ని కి పిలుపునివ్వడం జరిగింది.బుధవారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ దున్నా గురువయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో టియుసిఐ ఖమ్మం ఏరియా అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కిన్నెర నారాయణ నాయకులు రెడ్డి గారు యుగేందర్ బాబు వీరబాబు కాంతయ్య దేవ మోహన్ రాము నరసయ్య ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులు



**ఖమ్మం, జనవరి 08, మహా:** ఇటీవల నగరంలోని అపార్ట్మెంట్ లో దొంగతనం ఘటన తో పాటు పలు చోరీ కేసుల్లో నిందితుడు గుగులోతు నవీన్ ను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సి సి ఎస్ ఏసీపీ సర్వర్, పోలీస్ సిబ్బంది బి.మాంగిత్య, ఎం.గజేంద్ర ఎస్.శ్రీనివాస్, కె.సుధాకర్ లకు క్యాష్ రివార్డ్ అందజేశారు.

## ఎన్నికలొప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నాం...



**నేలకొండపల్లి, జనవరి 8 మహా:** ఎన్నికలొప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని జిల్లా పంచాయతీ అధికారి పి.ఆశాలత పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. మంచినీటి కుళాయిలు, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఏజెన్సీ నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్ల తో మాట్లాడారు... ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు సిబ్బంది ని నియామకం –చేశాం. బ్యాలెట్ బాక్స్ లు క్లినింగ్ చేసి ఉంచామన్నారు. పేపర్ల ముద్రణ సైతం టెండరింగ్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్లకు వివిధ రకాల 12 గుర్తులతో ముద్రణ ను చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ముద్రణ ను పోలీస్ బందోబస్తు, నోడల్ అధికారుల సమక్షంలో పటిష్ట భద్రత నడుమ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ' వ్యాప్తంగా ఇంటి పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ఆరో స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఏజెన్సీ లు నిర్లక్ష్యం చేయకుండా ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఆమె వెంట మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలి

**నేలకొండపల్లి, జనవరి 8 మహా :** వాసవి క్లబ్స్ సేవలు మరింత విస్తృతం చేయాలని జిల్లా గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలోని వాసవి భవన్ లో నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి మండలాలకు చెందిన క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు బుధవారం ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మారుమూల గ్రామాలలో సైతం సేవలు చేసేందుకు కార్యచరణ ను రూపొందించాలని పేర్కొన్నారు. రీజియన్ లో క్లబ్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. అనంతరంనిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. వాసవి క్లబ్ నుంచి నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ వరప్రసాద్, దివాకర్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, రేగూరి వాసవి, ఆశోక్, అచ్చుతీమయ్య, మాటూరి సుబ్రహ్మణ్యం, కొత్తా రమేష్, కొత్త కరుణ, పవన్, తెల్లాకుల జయశ్రీ, జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇళ్లకి సీ.ఎం సహాయనిధి చెక్కులు



**పెనుబల్లి, డిసెంబర్ 8:మహా:** మండల పరిధిలోని సుమారు 25 గ్రామాలలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ దంపతులు సుడిగాలి పర్యటన చేశారు. దీనిలో భాగంగా అనారోగ్యానికి గురై వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కోరిన 45 మంది లబ్ధిదారులకు సుమారు 12 లక్షల 71 వేల రూపాయల విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే దంపతులు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరితోందని గ్రామస్థాయి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రత్యర్థులు ప్రచారం చేసే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే అన్నారు. సమన్వయం పాటించి అభివృద్ధిని కాంక్షించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు బిఆర్ఎస్ నాయకులు భయపడరు



**ఖమ్మం రూరల్, జనవరి 8, మహా:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు ఏనాడు భయపడరని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం తలసేమియా వ్యాధి బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఖమ్మం జిల్లాలోని మండల నాయకులు, కార్యకర్తలు కలిసి తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేయాలని ఆలోచించి, శిబిరం నిర్వహించడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మాజీ జెడ్పిటిసి వర ప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాయకులు ఆసిఫ్ పాషా, మరికంటి రేణు బాబు, జానకి రాములు, సంజీవరెడ్డి, కృష్ణారావు, లక్ష్మణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

**బి.జే.పి నాయకులు పోలీసుల మధ్య తోపులాట.. బి.జే.పి నాయకుల అరెస్టు,టూటౌన్ కు తరలింపు**



**ఖమ్మం, జనవరి 08, మహా:** భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి నిరసనగా ఖమ్మం నగరం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీ గా బయలు దేరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించగా మయూరి సెంటర్ లోపోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు బిజెపి నాయకులు మధ్య తోపులాట జరిగింది. బిజెపి నాయకులు కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకొని బిజెపి నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి బిజెపి నాయకుల తలలు పగలగొట్టి రక్తం వచ్చే విధంగా కొట్టినటువంటి కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అనటానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన నేటి వరకు ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తున్నటువంటి సందర్భంలో ప్రజల దృష్టిని మరల్చడానికే ఇటువంటి భౌతిక దాడులకు కాంగ్రెస్ పార్టీ పూనుకుంటుందని ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదని ఇటువంటి దాడులను ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, ఇటువంటి సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో ఇవే చివరి సంఘటన కావాలని మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్ నాయక్, రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈదుల వీరభద్రం, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలు మరి వెంకట్, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు తాజనోత్ భద్రం, జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ నారాయణ యాదవ్, వీరవల్లి రాజేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, ఖమ్మం 3 టౌన్ ప్రధాన కార్యదర్శిలు అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, నాయకులు వల్లాల రమేష్, కొప్పు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి




**ఖమ్మం క్రైమ్ , జనవరి08, మహా:** డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్ అన్నారు.సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబాగాంధి బాలిక విద్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ..బాధితులను ఆందోళనకు గురిచేయటానికి సైబర్ నేరస్థులు ఒత్తిడి చేస్తారని, చట్టాన్ని అమలు చేసేవారు ఎప్పుడూ డబ్బు డిమాండ్ చేయరని, ఫోన్ కాల్స్ వాట్సాప్ లలో అరెస్ట్ వారెంట్లను జారీ చేయరని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తులనుండి వచ్చే సమాచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం కోసం అడిగే వ్యక్తుల కాల్స్, సందేశాలు లేదా ఇమెయిల్స్ లను నమ్మవద్దని అన్నారు. ఎవరైనా సంప్రదించినట్లయితే, వెంటనే సమాచారాన్ని పంచుకోవద్దని, డబ్బులు చెల్లించవద్దని అన్నారు. ఏదైనా స్కామ్ జరిగినట్లయతే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా డయల్ 1930 ఫిర్యాదు చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు

**ఖమ్మం సిటి, జనవరి 08, మహా:** డీఆర్డీఓ ఆఫీస్ నుంచి మయూరి సెంటర్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై అక్రమంగా కట్టిన నిర్మాణాలను తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డు మీద నిర్మించిన రాంపులు, దిమ్మెలు, హోల్డింగ్ బోర్డులు, చికెన్ షాపులు, నూడిల్స్ పాయింట్లు, డబ్బా కొట్లు, రేకుల నిర్మాణాలను జేసీబీ సహాయంతో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, డీఆర్ఎఫ్ సిబ్బంది, ఏసీపీ ఆధ్వర్యంలో సమన్వయం చేసుకుని పనులు నిర్వహించారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా చేయడం లక్ష్యంగా తీసుకుని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం సూచనల ప్రకారం రోడ్లపైన అక్రమంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించడం అవసరమని, వాటిని తొలగించకపోతే ప్రజల పట్ల అన్యాయం జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ చర్యలపై ప్రజలు మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొంతమంది ఈ చర్యలను స్వాగతిస్తే, మరికొంతమంది వ్యాపారుల ఉపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు తెలిపారు, "అక్రమ నిర్మాణాలు పట్టణ వ్యాప్తికి పెద్ద అడ్డంకిగా మారుతున్నాయి. రోడ్డు రవాణా సౌకర్యానికి ఆటంకం కలిగించేవి, ప్రజల భద్రతకు ప్రమాదకరమైనవి తొలగించడమే మా లక్ష్యం. దయచేసి ప్రజలు సహకరించాలి." ఈ తొలగింపు చర్యలు ప్రారంభం కాకముందు సంబంధిత వ్యాపారులకు నోటీసులు జారీ చేయడం జరిగింది.

# చదువుకోసం చేసే సేవ నిలిచిపోతుంది

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, జనవరి,8, మహా:** సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సహారా మినిస్టరీ, తానా పౌండేషన్ సహకారంతో డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాలుగు లక్షల విలువ చేసే 8 ల్యాప్‌టాప్‌లు, 4 సైకిల్స్, ద్యివాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రఘునాధపాలెం కేజీబీవి విద్యార్థులకు అవసరమైన 20వేల రూపాయిలతో సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. ఖమ్మం అంటే సేవకు ప్రతిరూపంగా దాతలు ముందుకు వస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను, జిల్లాను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు తాము ఎదుగుతూ, తోటి వారికి చేయతనిచ్చే గొప్ప మనసు కలవారని ఇలాంటి జిల్లాల్లో కలెక్టర్ గా పని చేయడం తనకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.విద్యార్థులు మనతోపాటు మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు.సహారా మినిస్ట్రీస్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్, తానా ఫౌండేషన్, రోటరీ వంటి సంస్థలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నాయని వారు అందించే సహాయాలను అందిపుచ్చుకొని లక్ష్యాలను చేదించేలా కష్టపడి మంచి జీవితంలోకి అడుగు పెట్టాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తం, మునుకుంట్ల సుబ్బారావు, మానసిక శిక్షకులు రాణా ప్రతాప్ నున్న కృష్ణప్రియ, తుళ్లూరి నిర్మల, దొడ్డపనేని కృష్ణారావు, వాసిరెడ్డి అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీకి సిద్ధం



**ఖమ్మం రూరల్, జనవరి 08: మహా:** ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. మల్లెమడుగు గ్రామంలో మూడు బ్లాక్ లలో నిర్మిస్తున్న 84 ఇండ్లు, పరిసరాలను కలెక్టర్ తిరిగి క్షుణంగా పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి దశలో ఉన్న చిన్న, చిన్న పనులను రెండు రోజులలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి లోపు అర్హలైన నిరుపేద లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్దం చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించే వారికి కావలసిన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అదేశించారు. మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ లో 29, నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలకు, అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో కామేపల్లి కారేపల్లి యువకులు

**కామేపల్లి జనవరి 8(మహా ):** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవా కార్యక్రమంలో కామేపల్లి, కారేపల్లి మండలాలకు చెందిన యువకులు ఎంతో ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుసుమ నాగరాజు టీం లీడర్ ఆధ్వర్యంలో 10 మంది యువకులు వారం రోజులపాటు తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్న వయసులో భక్తి భావం నెలకొనడంతో మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రాము, నల్లమోతు రంగారావు, బాషా నాయక్, సతీష్ కుమార్, పోట్లకాయల హుస్సేన్(బాలాజీ), కుసుమ, శ్రీనివాస్, శ్రావణ్, లక్ష్మా, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు



## ధనవాయిగూడెం సబ్ స్టేషన్‌లో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**ఖమ్మం సిటి, జనవరి 08, మహా:** రాబోయే వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ ను సముచితంగా అందుకొనటానికి ఖమ్మం టౌన్-1 సెక్షన్ లోని ధనవాయిగూడెం 33/11 కెవి సబ్ స్టేషన్ లో కొత్త 5.0 ఎమ్.వి.ఎ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. బుదవారం నాడు 3.0 ఎమ్.వి.ఎ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త 5.0 ఎమ్.వి.ఎ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కొత్త ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ సరఫరా మెరుగుపరచడమే కాక, అధిక లోడ్ ను సులభంగా తీసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంది. 3.0 ఎమ్.వి.ఎ ట్రాన్స్ఫార్మర్ వృద్ధి చెందుతున్న విద్యుత్ డిమాండ్ ను తట్టుకోలేకపోవడంతో, 5.0 ఎమ్.వి.ఎ ట్రాన్స్ఫార్మర్ ను 80 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్య ద్వారా స్థానిక ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం, తద్వారా విద్యుత్ సమస్యలను నివారించడం జరుగుతుంది. భవిష్యత్తులో వేళ్ల వద్ద వచ్చే విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.

## అందుబాటులో ఆడ దూడలు పుట్టే సెమన్



**నేలకొండపల్లి, జనవరి 8 మహా:** ఆడ దూడలు పుట్టే సెమన్ ను సబ్సీడీ పై అందించనున్నట్లు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్.కె.వెంకటనారాయణ తెలిపారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో బుధవారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ను నిర్వహించారు. మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాడి ద్వారా రైతులు ఆర్థికా స్వాలంభన సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని పేర్కొన్నారు. ఆడ దూడల జననం కోసం ప్రత్యేకంగా సెమన్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఒక్కో దాని ఖరీదు రూ.825 ఉండగా, ప్రభుత్వం రూ.625 సబ్సీడీ అందిస్తుందని అన్నారు. మిగతా రూ.200 లు రైతులు చెల్లించాలని సూచించారు. అదే. విధంగా గొర్రెలు, మేకలు, పందులు, నాటు కోళ్ల పెంపకం కోసం ప్రత్యేకంగా యూనిట్ల ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వీటికి 50 శాతం సబ్సీడీ ని అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు పాల దిగుబడి తో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉన్న గోపాలమిత్ర సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశువుల ను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లిప్ట్ చైర్మన్ భూషయ్య, వైరా సంస్థ ఈవో కె.కిషోర్,పశువైద్యాధికారి భువనేశ్వర్, సూపర్వైజర్ శంకరయ్య, గోపాలమిత్ర లు బోయపాటి నారాయణరావు, నరసింహారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక

ANN తెలుగు

## ఆలయ కమిటీ పై ఆదివాసీ నేతల ఆగ్రహం



**అశ్వారావుపేట, జనవరి 8, మహా:** అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో కొలువై ఉన్న చిలకల గండి ముత్యాలమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీని స్థానిక ప్రజా ప్రతినిధులు ఇటీవల ఏర్పాటు చేశారు. అయితే ఈ కమిటీ ఏర్పాటు పై ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన కమిటీ ఏజెన్సీ ప్రాంతాల నిబంధనలు మరియు 1/70 యాక్ట్‌ను ఉల్లంఘిస్తూ తీర్మానం లేకుండా ఏర్పాటు చేయడాన్ని తుడుం దెబ్బ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. గ్రామసభ నిర్వహించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదని వారు తెలిపారు. ఆలయ అధ్యక్షుడిగా ఆదివాసీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర కులస్తులను నియమించడం తగదని, ఇది ఆదివాసీల హక్కులకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ఆదివాసీ ఎమ్మెల్యే ఉండి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడంపై ప్రశ్నిస్తూ, వెంటనే నూతన కమిటీని రద్దు చేసి ఆదివాసులతో కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తుడుం దెబ్బ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎనిమిరేటర్స్ డేటా ఆపరేటర్స్‌ల ఎదురుచూపులు



**ఇల్లందు, జనవరి 8, మహా :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన ఎనిమినేటర్లు, ఈ సర్వే సంబంధించిన డేటాను సిస్టం లో ఎంటర్ చేసిన డేటా ఆపరేటర్లు వారికి అందించే డబ్బుల కోసం ( రెమినైజేషన్) రెండు నెలలుగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వేను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ప్రక్రియ మొత్తం విజయవంతం కావడంలో కృషి చేసినటువంటి ఎనిమినేటర్లు, వివరాలను సిస్టంలో పొందు పరిచేందుకు ప్రభుత్వ ప్రైవేటు డేటా ఆపరేటర్లు అహర్నిశలు కృషి చేశారు. ఇల్లందు పట్టణం మండలంలో 247 ఎనిమినేటర్లు, 25 సూపర్వైజర్లు, వందమందికి పైగా డేటా ఆపరేటర్లు సర్వే విధుల్లో పాల్గొన్నారు. అయితే వీరికి అందాల్సిన రెమ్యూనరేషన్ విషయంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలాన అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎనిమినేటర్ కి రూ 10,000, డేటా ఆపరేటర్ కి ఒక కుటుంబానికి సంబంధించిన వివరాలను సిస్టంలో ఎంట్రీ చేసినందుకు రూ 7లు చెల్లించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మొత్తం అందించడంలో జాప్యం కావడంతో ప్రైవేట్ డేటా ఆపరేటర్లు ఇబ్బందులకు గురవుతున్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**మణుగూరు, మహా:** సైబర్ నేరాల మోసాలు, మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల బుధవారం స్థానిక సీఐ సతీష్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, సోషల్ మీడియాలో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులు పంపించే లింకులను ఓపెన్ చేయద్దని, అదేవిధంగా తెలియని నెంబర్ల నుండి వచ్చే ఫోన్లను స్పందించొద్దని తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నత స్థాయికి చేరే విధంగా చదువుకోవాలని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఎంతోమంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడమే కాక కుటుంబాలకు దుఃఖాన్ని మిగులుస్తున్నారని అన్నారు. చదువుపై దృష్టి పెట్టి విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రంజిత్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పాయం

మణుగూరు, మహా: పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండలంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ముందుగా వెంకటాపురం సమీక్ష సమావేశంలో పాల్గొని అనంతరం మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**అశ్వారావుపేట, జనవరి 8, మహా:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటించాలని, అవగాహనతో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 50 వేల రోడ్డు ప్రమాదాలు సంభవించాయని వివరించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం సామాజిక సమస్యగా మారిందని, ప్రతి ఒక్కరూ ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు, రోడ్లు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని హితవు పలికారు.

## సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

**మణుగూరు, మహా :** నూతన సంవత్సర సందర్భంగా చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆదేశం మేరకు సింగరేణియులందరికి ప్రేరణ కలిగేలా, నూతనోత్సాహం కలిగించేలా, సింగరేణి యాజమాన్యం సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సంక్షేమానికి సామాజిక సేవలకు ప్రతీకగా రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్లను మణుగూరు ఏరియాలోని ప్రతిసింగరేణి ఉద్యోగికి అందజేయడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓ టు జిఎం డి.శ్యామ్ సుందర్, ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఏజిఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, డిజిఎం (ఐఈడి) కే వెంకట్ రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు పాల్గొన్నారు.

